# ప్రసంగం నోట్సు: “ఆయన ... సమాధి చేయబడెను”

సువార్త యొక్క మూడు ప్రధానమైన వాస్తవాలు: క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానాలు అనేవి. ప్రభువు తన మరణ, పునరుత్థానాలను ముందుగానే సూచించుతూ వచ్చారు (మత్తయి 16:21; 17:22, 23; లూకా 18:31–33). ఆయన తన సమాధిని కూడా ప్రకటించారు. యోనా “తిమింగలము కడుపులో” ఉండడం, “అలాగే మనుష్య కుమారుడు మూడు దినములు మూడు రాత్రులు భూమి గుండెలో ఉండగలడని” ఆయన సూచించారు (మత్తయి 12:40). బేతనియలో మరియ ఆయనకు అత్తరు పూసినప్పుడు తన భూస్థాపనను గూర్చి క్రీస్తు ప్రభువు తేటగా మాట్లాడారు. “ఈమె తన శక్తి కొలదిచేసి, నా భూస్థాపన నిమిత్తము నా శరీరమును ముందుగా అభిషేకించెను” (మార్కు 14:8; మత్తయి 26:12; యోహాను 12:7).

దానిమటుకు అదిగా, తక్కిన రెండు ప్రధానమైన వాస్తవాలు ఎంత ప్రాముఖ్యమో సమాధి చేయబడడం కూడా అంతే ముఖ్యం; అయితే జ్ఞాపకార్థ చిహ్నామైయున్న సంభవం(ఆయన మరణం) చేతను, తరువాత జరిగిన సంచలనాత్మకమైన సంభవం (ఆయన పునరుత్థానము) చేతను అది మరుగునపడింది. క్రీస్తు సమాధి చేయబడడంలోని ప్రాధాన్యత ఏమి? సువార్త కథనంలో దాని పాత్ర ఏమి? ఆ సమాధి కార్యక్రమం మన జీవితాలమీద ఎలాటి ప్రభావాన్ని కనుపరచుతుంది? ఈ ప్రశ్నలను పరిశీలించడానికి కొద్ది సమయం తీసికొందాం.

## గతంలో ఆయన సమాధి చేయబడడం

క్రీస్తు మృతిచెందినట్టు ప్రకటింపబడినప్పుడు, ఆయన దేహాన్ని తీసికొనినట్లు అరిమతయియ యోసేపు పిలాతునొద్ద అనుమతి తీసికొన్నాడు. నీకొదేము సహాయముతో, యోసేపు ఆయన దేహమును నారవస్త్రముతో చుట్టి తన క్రొత్త సమాధిలో పెట్టాడు (మత్తయి 27:59, 60; మార్కు 15:46; లూకా 23:50–53; యోహాను 19:38–40).

*సమాధి ప్రేమతో జరిగించిన ఒక కార్యక్రమం.* యోసేపు దానిని తప్పించక పోయినట్టయితే, నేరస్థుల కొరకు ఏర్పరచబడిన గుర్తు తెలియని సమాధిలో ఆయన మృత దేహాన్ని పారవేసియుండేవారే.[1]

*అది ధైర్యముతోగూడిన కార్యం.* ఆ పరిస్థితులలో క్రీస్తు మృత దేహాన్ని తమకు

చెందినదైనట్టు అడిగి యోసేపు, నీకొదేములు ఎంతో రిస్కు తీసికొన్నారు.

*అది అవసరమైన కార్యం.* ధర్మశాస్త్ర ప్రకారం క్రీస్తు దేహం సూర్యాస్తమయానికి ముందే పాతిపెట్టబడవలసియుంది. అతి ప్రాముఖ్యమైన విషయమేమంటే, క్రీస్తు నిజంగానే మృతిపొందినట్టు స్థాపించడం కూడా అవసరం. మృతిపొందిన క్రీస్తే తిరిగి బతికి వచ్చాడని నిరూపించవలసి ఉంది.

*అది తగిన కార్యం.* కోట్లకొలది మనుష్యులు చనిపోయారు, వారి మృత దేహాలను పాతిపెట్టారు. ఆయన కూడ "అన్ని విషయములలో తన సహోదరత్వమును చూపాడు" (హెబ్రీ. 2:17), క్రీస్తు కూడా "భూగర్భంలో" పాతి పెట్టబడడం తగియుంది (మత్తయి 12:40). యుగాంతరాలలో జరిగిన అద్భుతాన్ని కుతూహలపడే వారందరూ చూడకపోవడం కూడా తగిందే.

*అది ఎదురుచూచునట్టి కార్యం.* మూడు అంచెలున్న ఏర్పాటులో అది కేవలం రెండవ అంచ, అయితే యోసేపు నీకొదేము దాన్ని అలా గుర్తించలేదు, అది అంతం కాదు; దానికి భిన్నంగా, అది మరొక ఆరంభాన్ని అపేక్షించింది.

## నేటి మన సమాధి

మనం పాతి పెట్టబడడమంటే, చనిపోయాక మన భౌతిక కాయాలను చనిపోయాక సమాధి చేయడాన్ని గూర్చి నేను సూచించడం లేదు. బాప్తిస్మమందు క్రీస్తుతో మనం సమాధి చేయబడడాన్ని గూర్చి మాట్లాడుతున్నాం. క్రీస్తు బలికిని బాప్తిస్మానికిని మధ్యగల సంబంధాన్ని గూర్చి క్రొత్త నిబంధన నొక్కి పలుకుతుంది (రోమా 6:3, 4; కొలస్సీ. 2:12).

*అది ప్రేమతో కూడిన కార్యమైయుండాలి.* మనం క్రీస్తును ప్రేమించినట్టయితే, బాప్తిస్మం పొందాలనే ఆయన ఆజ్ఞకు మనం లోబడతాం (యోహాను 14:15).

*అది ధైర్యంతోకూడిన కార్యం.* బాప్తిస్మం పొందాలనే తీర్మానానికి ధైర్యం, కొన్నిసార్లు గొప్ప ధైర్యం అవసరమైయుంటుంది.

*అది అవసరమైన కార్యం.* ప్రభువుకు లోబడి రక్షణయను దీవెన పొందడానికి యిది అవసరమైన భాగంగా బైబిలు అభివర్ణిస్తుంది (మార్కు 16:15, 16; అపొ. 2:38; గలతీ. 3:26, 27).

*అది తగిన కార్యం.* ప్రభువు సిలువను మోసికొనువారమై (మత్తయి 16:24 చూడు), మనం "ఆయనతోకూడ పాతిపెట్టబడవలసియుంది" (రోమ 6:4). నీటి సమాధిని మనం అనుభవించడం, తలమీద నీళ్లు పోయడం కాక, ముంచబడడం తగినదైయుంది.[2]

*అది ఎదురు చూచుచుండునట్టి కార్యం.* నీటిలో మనం పాతిపెట్టబడడం కేవలం రెండవ అంచ లేక మెట్టు[3] "నూతన జీవముపొంది నడుచుకొనునట్టు" మూడవ మెట్టు (నీటి) సమాధినుండి లేపబడడం (రోమా 6:4). మనం క్రైస్తవ జీవితాన్ని కొనసాగించి నట్టయితే, మన భౌతిక కాయాలు భూగర్భంలో ఉంచబడడం అంతంకాదని ఉత్సాహంతో కూడిన నిరీక్షణ కలిగింయుంటాం. ఏదో ఒక దినాన మనం కూడా మృతులలోనుండి

లేచివస్తాం (1 కొరింథీ. 15:20, 23)!

---

సూచనలు

[1]"చరిత్రలో మూడు అతి ముఖ్యమైన దినములు" అనే పాఠమును చూడు. [2]"రక్షణను గ్రహించుట" అనే రచనను చూడు. [3]మొదటి మెట్టు "అహం" మరణించడం (రోమా 6:6).